
# కానుక

కైమాధురి



"సీతా" అన్న పిలుపు విని అన్నరు పేపర్లోంచి తలెత్తాను.

"రావే రాధా నీ కోసమే చూస్తున్నా"నంటూ ఎదురెళ్ళి ఆహ్వానించాను

"ఏం ఎదురు చూపటమో బాబూ. కాళ్ళన్నీ పట్టుకుపోయినయ్యి ముందు కాసిని చల్లటి మంచి నీళ్ళియ్యి" అంటూ అలసటగా పడక్కుర్చీలో వాలి ఫ్రీగా పడుకుంది రాధ.

"మంచి నీళ్ళేం ఖర్మ కాఫీకూడా వుంచాను ఒక్క నిమిషం వుండు" అని కిటికీలో కూజాలోంచి నీళ్ళువంపి ఇచ్చాను గ్లాసులోకి.

కాఫీ అయ్యాక ఓ పది నిమిషాలు కబుర్లు చెప్తూ కూర్చుంది.

"పిల్లలేమయ్యారు సీతా? రేపు నువ్వొచ్చేటప్పుడు వాళ్ళనికూడా తీసుకురా" అంటూ కుంకుమ భరిణె తీసి మొహాన బొట్టు పెట్టింది. ముక్కుమీద రవ్వంత రాలితే కొనగోటితో విదిలించేశాను.

"త్వరగా వచ్చెయ్యి. నీ కోసం ఎదురు చూస్తుంటానూ" అంటూ పరుగులు పెడ్తూ వచ్చినంత హడావుడిగానూ వెళ్ళిపోయింది.

రాధ పుట్టినరోజు రేపు.

నాకన్న అర్నెల్లు పెద్దదయిన పెళ్ళి కాని రాధకూ, ఆరేళ్ళ కొడుకూ, ఇద్దరు పిల్లలూవున్న నాకూ స్నేహం ఈ నాటిదా పద్నాలుగేళ్ళనాటిది.

రేపు రాధ పుట్టినరోజు. పదిరోజులుగా ఈ ఆలోచన సాగుతూనేవుంది. రాధకి ఏమైనా కొనివ్వాలి. రాధ ఇచ్చినవన్నీ చిరునవ్వుతో స్వీకరించానేగాని ఏమివ్వను తిరిగి. ఎవరో కవి కుమారుడన్నట్టు హృదయమే కానుకగా ఇద్దామన్నా అది మాత్రం నా దగ్గరుందా

ప్రాణేశ్వరుడూ — పిల్లలూ — యావలూ —

"ఇదో సరదాకి అలవాటుకింద జరుపుకోవటమేగాని ఈ ప్రజెంటేషన్లూ యివీ తెచ్చే వాళ్ళకి ఎలావున్నా తీసుకోవటానికి ప్రాణం తప్పినట్టు వుంటుంది. రాను రాను యిది తెచ్చే వాటి కోసం చేసిన ఏర్పాటులా మారింది. వద్దే నువ్వేం తేవద్దు. నామీద వట్టూ" — అంటుంది తను. నేను లేనిదాన్నే అయినా స్నేహాన్ని బిజినెస్ డీల్‌లా ఎలా చూడను!

ఆరోజు గడచింది.

మర్చేపోయాను మా ఆయన రిట్రెంచి అయ్యారు.

ఆ మధ్య గవర్నమెంటువాళ్ళు రిట్రెంచి చేస్తున్నారు అంటే యిదేదో ప్రమోషన్ లాటిది గాబోలు అనుకుని ఆహా! ప్రభుత్వంవారు ఎంతమంచివారు చేతులెత్తి మొక్కొచ్చు" అనుకున్నాను. తీరా నింపాదిగా తేలింది. రిట్రెంచిమెంట్ అంటే వుద్యోగాలు ఊడగొట్టట అవిట. ఆ కథ అట్లావుందా. ఖర్చు తగ్గించుడు. పొదుపు చేయుడు అంటే ఎంతవరకు చెయ్యగలం? పొదుపుచెయ్యాక పారేసుకుంటున్నామా? ఆ సంగతి ఒకరుచెప్పాలా. ఆ మధ్య పొదుపు ప్రచారంచేస్తూ అయిదు గజాలచీరలు కట్టమని సెలవిచ్చారు. నయం. గూడకట్లు కట్టుకోమనలేదు.

సరే ఆ సంగతటుంచి ఖర్చు ఏం తగ్గిస్తాం. శేరు పాలని అర్ధశేరు చెయ్యగలంగాని చంటి వెధవల్ని పస్తుంచలేంగా. మూడ్నెల్లకి ముచ్చటగా ఓ సినిమా చూసేవాళ్ళం వాల్‌పోస్టరు చూచి తృప్తిపడుతున్నాం.

అసలు సంగతి మర్చిపోయి ఈ సోదిలో పడ్డాను.

యిల్లంతా కాలుగాలిన పిల్లిలా తిరిగాను.

మై రిట్రెంచ్డ్ హజ్బెండ్ నా అవస్థచూసి జాలిపడ్డారు.

"సీతా పోనీ ఎవర్నయినా అడిగి ఓ పది తీసుకురానా" అన్నారు.

"వద్దులెండి ఇప్పటికే మీకు అప్పారావు పేరు సార్ధకమైపోయింది" అన్నా. అన్నాక ఆ వేట ప్రయత్నం విరమించుకున్నారు.

ప్రెజెంట్ — ఆ వస్తువులో ప్రేమనంతా రంగరించి అరగదీసి ఇవ్వాలి.

కాసేపు దొడ్లో పచార్లు చేసేను.

లోపలికొచ్చి తెల్లని సిద్దిపేట చీర కట్టుకుని తిలకం పెట్టుకున్నాను. కాటుక నిండుగా దిద్దుకున్నాను.

రాధకి అమూల్యమైన కానుక సిద్ధం చేశాను.

"పిల్ల వెధవల్ని రోడ్డుమీదకి పోనీకండేం" నే చిటికెలో వచ్చేసి అన్నం వండేస్తాగానీ మీరు చెయ్యి కాల్చుకోకండేం.




పక్కింటబ్బాయి యిచ్చాడక్కా

ఇన్ని అప్పగింతలు పెట్టి గడపలో నిలబడ్డ శ్రీవారికి చెయ్యూపి మలుపు తిరిగాను.

రాధ ఇల్లంతా అగరొత్తులూ, సెంట్లతో ఘుమ ఘుమ లాడుతోంది. ఫామిలీ ప్లానింగ్ ఆఫీసరు గారి భార్యకాబోలు సంతానంతో ఓ ఎకరం నేల ఆక్రమించుకుని కూర్చుని వుంది.

ఓ వైపు ఇల్లనిండా కానుకలు.

ఆ వైపు గదినిండా కాలేజీవాళ్ళూ—కన్నె పిల్లలూ. ఆఫీసర్ల భార్యలూ అర్భాటంగా వుంది.

నేను వాళ్ళని పట్టించుకోలేదు వాళ్ళు నన్ను గమనించలేదు. ఓ మూల బిల్లిలా కాపేచు నిలబడి పిల్లిలా రాధ దగ్గరకు వెళ్ళాను. రాధ నన్ను చూసి నవ్వి వెంటనే కోపం తెచ్చుకుంది పిల్లల్ని తేనందుకు.

రాధని పక్కగదిలోకి పిల్చుకుపోయాను.

"డియర్ రాధీ, నీకు వెయ్యి వసంతాల శుభా కాంక్షలు.

నీ లైఫ్‌లో ప్రతిరోజూ పుట్టినరోజులాగే గడవాలి. నీ జీవితంలో ఇంద్రధనసు విరియాలి. నువ్వు పిల్లాపాపలతో కళకళ్ళాడుతూ బ్రతకాలి. అని కోరుకోవటంకంటె నేను నీకు ఏమివ్వ గలను. కళ్ళల్లో నీళ్ళు నిల్చాయి. బజార్లో వందలు ఖరీదుచేసే చీరలున్నాయి. అంతకన్నా ఖరీదయిన వస్తువులున్నాయి. కాని ఈ బీద స్నేహితురాలు నీ కోసం యిది మాత్రమే తేగలిగింది.

మాట్లాడలేక గుప్పిట తెరచాను.

కనకాంబరాలు, సన్నజాజులు, మరువం కలిపిన యింతపొడుగు దండ.

కలిమికన్న చెలిమికన్న స్వచ్ఛంగా పరిమళంగా—

"పీతా ! స్వీట్. ఎంత మంచికానుక తెచ్చావే.

## గాథావళి-72

# నిప్పులాంటి నిజం!

క్రుశ్చేవ్ (రష్యా ప్రధానిగా వున్నప్పుడు) మన దేశాన్ని పర్యటించిన సందర్భంలో కలకత్తాలో ఆయన అప్పటి బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్‌ను కలుసుకొన్నారు. ఆ సందర్భంలో క్రుశ్చేవ్ అన్నాట్ట: డాక్టర్ రాయ్! మీరు మా దేశానికి వచ్చి మా అభివృద్ధి దర్శించకూడదా?" అని.

"పరమాత్ముడి దయవుంటే తప్పక వస్తాను"

"మీరూ దేవుడున్నాడని నమ్ముతున్నారా?" కొంచెం ఎగతాళిగా అన్నాడు క్రుశ్చేవ్. విస్సంకోచంగా ఒప్పుకొన్నాడు రాయ్.

"మీకు దేవుడు ఎప్పుడన్నా కనిపించాడా? అన్నాడు క్రుశ్చేవ్.

"లేదు. కాని ఆయన ప్రభావందాలా సార్లు కనిపించింది. నీవెనుక ఉన్న నిప్పు నీకు కన్పించకపోయినా ఆ వేడి అనుభవిస్తూ. నిప్పు ఉన్నదని తెలుసుకోవడం అసాధ్యమా?" ఎదురు ప్రశ్న వేసిన రాయ్‌కు క్రుశ్చేవ్ సమాధానం చెప్పలేకపోయాడు!

మల్లాది హనుమంతరావు

డియర్. దీని నె నెంత యిష్టంగా, ప్రేమగా రించుకుంది.
స్వీకరిస్తున్నాను తెలుసా. ఇటుచూడు రాధ నా కళ్ళల్లోకి చూడబోయింది. ఆ కళ్ళ
యింతపొడుగు జడలో నిండుగా అలంక ల్లోనూ నీళ్ళున్నాయి.